## అలాంటి రోజులు మాకొద్దయ్యా...



నడికూడ : మాకు మూడు ఎకరాలు ఉంది. తోటలు పెట్టినం. కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలను ఏ నాయకుడు పంచుకున్న పాపాన పోలేదు. కరెంటు సక్కగ ఇయ్యకపోతుండే. మోటార్లు కాలిపోయేది. అర్ధరాత్రి, అపరాత్రి తేడా లేకుండా పొలాల పొంటి పోయేటోళ్లం. చీకట్ల విషపురుగుల పాలయ్యేటోళ్లం. తెలంగాణ వచ్చినంక పంటలు బాగా పండుతానయ్. కాంగ్రెసోళ్లు ఇచ్చే 3 గంటల కరెంటు ఎట్ల సరిపోతది..? కొంచమన్నా దిమాకు ఉందా వాళ్లకు..? కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లా పాత రోజులు వస్తయ్. ఆ రోజులు మాత్రం మాకొద్దయ్యా. ఇప్పుడు కేసీఆర్ సారు 24 గంటల కరెంటు ఇస్తాండు. నచ్చినపుడు బాయి కాడికి పోయి మోటరు ఏసుకుంటానం. నిమ్మలంగా ఉన్నం.

**- కావటి యాకయ్య, రైతు, గొల్లపల్లి**

## ఎంత తిరిగినా పనులు కాలేదు



ఆత్మకూరు : కాంగ్రెస్ పాలనలో కాగితాల పట్టుకుని కార్యాలయాల చుట్టూ ఎంత తిరిగినా ఏ అధికారి కనకరించకపోయేది. పట్టాదారు పాసు పుస్తకం గురించి ఏళ్లకొద్ది తిరిగిన పనులు జరగలేదు. ఒకప్పుడు ఏటా పహాణీ నకల్ తీసుకోనేటోళ్లం. భూములల్లో పట్టా కాలంలో వేరే వారి పేర్లు ఉండేవి. రెవెన్యూ అధికారులను నమ్మే పరిస్థితి లేకుండా పోయింది. సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు భద్రత కల్పించిండు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించిన సీఎం కేసీఆర్ పాలనను పది కాలాల పాటు కాపాడుకుంటాం. ఇప్పుడు మేము కంటి నిండా నిద్రపోతున్నాం. 3 గంటల కరంటు ఇస్తానన్న కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేయాలి.

**- మోర్తాల చందర్‌రావు, రైతు, చౌళ్లపల్లి**





ప్రతిజ్ఞ చేస్తున్న మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు

## చల్లా ధర్మారెడ్డికే మా ఓటు

### గవిచర్ల మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యుల ప్రతిజ్ఞ

సంగెం, నవంబర్ 20 : మండలంలోని గవిచర్ల గ్రామంలో సోమవారం మార్కండేయ పద్మశాలి సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంగెం జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ దొనికెల రమ-శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కండేయ పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు అనుమాండ్ల రమేశ్ ఆధ్వర్యంలో సభ్యులంతా కలిసి పరకాల ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేయాలని తీర్మానించుకున్నారు. 150 కుటుంబాలు 500 మంది ఓటర్లు ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం బీఆర్‌ఎస్ పార్టీకే ఓట్లేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెన్నూరి యాకయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పత్తిపాక రమేశ్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చల్లా ఎన్నికల ప్రచారం

గీసుగొండ, నవంబర్ 20 : మండలంలోని మూడు గ్రామాల్లో పరకాల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లార్మారెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్ తెలిపారు. ఉదయం 6 గంటలకు బొడ్డుచింతలపల్లి, 7 గంటలకు వంచనగిరి 8 గంటలకు శాయంపేట గ్రామాల్లో ప్రచారం ఉంటుందని పేర్కొన్నారు.



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## హోం ఓటింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలి

పరకాల, నవంబర్ 20 : నియోజకవర్గంలో హోం ఓటింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా తీసుకుంటున్న చర్యలను ఆర్వో శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు హోం ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు 302 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్‌వోలు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్పుల పంపిణీ పరిశీలన

సంగెం, నవంబర్ 20 : ఎన్నికల సందర్భంగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ రాజ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. మండలంలోని చింతలపల్లి, పల్లార్‌గూడ, ఎల్గూర్‌రంగంపేట, తిమ్మాపురం గ్రామాల్లో జరుగుతున్న పంపిణీని ఆయన పరిశీలించి బీఎల్‌వోలకు పలు సూచనలు ఇచ్చారు. గ్రామాల్లో ప్రతి ఓటరుకు పోలింగ్ స్లిప్పులను అందజేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఏఎస్‌డీ లిస్ట్‌ను తయారు చేసి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పంచాయతీ సెక్రటరీలు, బీఎల్‌వోలు స్థానికంగా ఉంటూ కలెక్టర్ ఆదేశాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కే కల్పన, గిర్దావర్ శారద పాల్గొన్నారు.

# పరకాలలో విపక్షాలకు స్థానం లేదు

- **ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
- **బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక**

పరకాల, నవంబర్ 20 : నియోజకవర్గంలో విపక్షాలకు స్థానం లేదని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు వద్ద మహేందర్ సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయనకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. దీంతో పార్టీలకతీతంగా బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చుపెట్టి, లబ్ధి పొందాలని చూస్తోందన్నారు. జడ్పీటీసీ మొగిలి, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్, పోచారం ఎంపీటీసీ కోరె రమేశ్, నాయకులు పల్లెబోయిన రాజు, చక్రపాణి పాల్గొన్నారు.



పరకాల : పార్టీలో చేరిన బీజేవైఎం నాయకుడికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : చౌళ్లపల్లిలో పార్టీలో చేరిన యువకులను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**చౌళ్లపల్లిలో..**

ఆత్మకూరు : మండలంలోని చౌళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేసి, సోమవారం ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాను కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో ఆదరసాని రంజిత్, సోలేంక హేమంత్, ఆదరసాని మోహన్‌రావు, అల్లం గోపి, అల్లం నవీన్, నకినపెల్లి ప్రశాంత్, శ్రీకాంత్, బోళ్ల రాజేశ్, కోరే భరత్, కొక్కరకొండ అఖిల్, కుక్కముడి ఉమేశ్, శ్యాసన్, భరత్, మహేశ్, మోరే సుశాంత్, రజినీకాంత్, మామిడాల రాజు, బోళ్ల రాకేశ్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ల్యాదళ్ల గ్రామంలో..**

దామెర : గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. సోమవారం ల్యాదెళ్ల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సూదమల్ల సుమన్, సూదమల్ల రంజిత్, సూదమల్ల సుభాష్, సూదమల్ల చిరంజీవి, మామిడి అరవింద్, సూదమల్ల భరత్, సూదమల్ల రాకేశ్‌తోపాటు మరికొందరు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంపీపీ శంకర్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు హింగె శ్రీనివాస్, సూదమల్ల మల్లయ్య, గొడిశాల తిరుపతి, డెంగు రాజేశ్వర్‌రావు, సాంబరాజు పాల్గొన్నారు.



దామెర : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ కాగితాల శంకర్

# అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి

పరకాల, నవంబర్ 20 : పరకాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో అండగా నిలిచి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి కోరారు. పట్టణంలోని వెల్లంపల్లిలో చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ప్రజలను కలిసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రాంగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంట విజయ, మాజీ ఎంపీపీ నేతాని సులోచన, యూత్ మండల అధ్యక్షుడు శాతరాసి సనత్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

**15వ డివిజన్‌లో..**

గీసుగొండ : పరకాల ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డి గెలిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, డివిజన్ నాయకుడు సుంకరి శివకుమార్ అన్నారు. గ్రేటర్ 15వ డివిజన్‌లో సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గోలి రాజయ్య, లక్ష్మణ్‌రావు, కిశోర్‌కుమార్, నాగరాజు, కొడా రాధ తదితరులు పాల్గొన్నారు.

**బొల్లికుంటలో..**


ఖిలావరంగల్ : గ్రేటర్ 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలో బీఆర్‌ఎస్ పరకాల నియోజకవర్గ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపు కోసం స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం విలీన గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేసిందన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి చూసి మరోసారి చల్లాను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ సోల్తీ భూమాత, డివిజన్ అధ్యక్షుడు కత్తెరపల్లి దామోదర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వజ్రయ్య, సోల్తీ నరేందర్, తరగల ప్రసాద్, బొజ్జం సుధాకర్ పాల్గొన్నారు.



పరకాల : వెల్లంపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న చల్లా జ్యోతి



గీసుగొండ : 15వ డివిజన్ కిర్తీనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ఖిలావరంగల్ : బొల్లికుంటలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గద్దె బాబు, బీఆర్‌ఎస్ నాయకులు